పాలనలో కూటమి వైఫల్యం

- ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుది
- హామీల అమలులో అంతా మోసం
- వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు పట్టణ నేతలు


'బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ'పై క్యూఆర్ కోడ్ ద్వారా వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

ఎమ్మిగనూరుటౌన్: పరిపాలనలో కూటమి ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు పట్టణ నేతలు విమర్శించారు. ఓట్ల కోసం ప్రజలను వంచించి గద్దెనెక్కిన సీఎం చంద్రబాబు ఏడాది పాలన పూర్తి చేసుకున్నా నేటికి ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు కామర్తి నాగేషప్ప, ఆయా వార్డుల కౌన్సిలర్లు రాజారత్నం, సూధాకర్, డిష్ కేశవరెడ్డి, నీలకంఠ, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్‌అహమ్మద్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సునీల్‌కుమార్, బీసీ విభాగ పట్టణాధ్యక్షుడు బజారిలు తదితరులు శుక్రవారం పట్టణంలోని 8, 9, 22, 26 వార్డుల్లో 'బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సీఎం చంద్రబాబునాయుడు మోసాలపై ప్రజలకు క్యూఆర్ కోడ్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగనన్న ప్రతి హామీని అమలు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి వారి బ్యాంక్ ఖాతాల్లో నగదు జమ చేసి ఆదుకున్నారన్నారు. ప్రస్తుతం అధికారంలో వున్న కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి ఏడాదైనా ఇచ్చిన హామీలు అమలు ఊసేత్తడం లేదన్నారు. ప్రజలను మోసం చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. పింఛన్ పెంచడం, ఇంట్లో ఎంత మంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం ఇస్తామని హామీ ఇచ్చి నేడు అరకొర అమలు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. నాడు జగనన్న అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశారన్నారు. కరోనా విపత్తులోనూ సంక్షేమ క్యాలెండర్‌ను కొనసాగించారని గుర్తు చేశారు. పాలనలో తేడాను ప్రజలు గుర్తించి కూటమి ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు ఎంకె శివప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి చిన్న, అంగన్‌వాడీ విభాగం జిల్లా కార్యదర్శి సావిత్రమ్మ, మైనారిటీ విభాగం పట్టణ అధ్యక్షుడు ముల్లా రసూల్, మహిళా అధ్యక్షురాలు లతారెడ్డి, పట్టణ నాయకులు కోటకొండ నరసింహులు, అల్తాఫ్, పాలశ్రీనివాసరెడ్డి, యూసుఫ్, బజారిరెడ్డి, గురువయ్యబాషా, జేరుబండి రఘువీర, నరేష్,గౌస్, వీరారెడ్డి, రాజ్‌కుమార్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్‌కు ఎగనామం

కోసిగి: సీఎం చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్‌కు ఎగనామం పెట్టారని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పి. మురళీ మోహన్ రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం సాయంత్రం కామన్‌దొడ్డి గ్రామంలో గ్రామ నాయకుడు ఈడిగ నరసింహులు గౌడ్ ఆధ్వర్యంలో బాబు బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ తిరిగి క్యూఆర్ కోడ్ బాబు మోసాలను ప్రజలకు వివరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పథకాలు, కూటమి ప్రభుత్వం తీరును ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా మురళీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఏడాది గడిచిన ఇప్పటి వరకు మహిళలకు ఉచిత బస్సు, రైతులకు సహాయం, 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1500.. ఏ ఒక్కటి రాలేదన్నారు. గ్రామంలో కొందరు వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే బాగుండేదని ఇంటింటికి సంక్షేమ పథకాలు వచ్చేవని గుర్తు చేసుకున్నారు. కనీసం విద్యార్థులకు ఇచ్చిన బ్యాగుల్లో కూడ నాణ్యత లేకుండా నెలరోజులలోగా చినిగి పోయాయని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు నాడుగేని నాగరాజు, షంషుద్దీన్, కాంట్రాక్టర్ నాగరాజు, గానిగ వీరస్వామి, బసిరెడ్డి, కాంట్రాక్టర్ నాగరాజు, నరసింహులు, ప్రతాప్, కొరివి నాగరాజు, కుమార్, కట్టెల నరసింహులు, సుల్తాన్, బషీర్, వెంకటేష్, అయ్యప్ప, హనుమంతు అనుబంధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కామన్‌దొడ్డిలో బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ క్యూఆర్ కోడ్ పత్రాన్ని అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి మురళీ మోహన్ రెడ్డి, నేతలు

కూటమి ప్రభుత్వంలో టీడీపీదే పెత్తనం


మాట్లాడుతున్న బీజేపీ నేత పి.పురుషోత్తం రెడ్డి

మంత్రాలయం రూరల్: కూటమి ప్రభుత్వంలో టీడీపీదే పెత్తనంగా ఉందని.. బీజేపీ, జనసేన నేతలకు ప్రాధాన్యత కొరవడిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి.పురుషోత్తంరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని కల్లుదేవకుంట గ్రామంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ నాయకులకే తప్ప ఎక్కడ కూడా బీజేపీ, జనసేన నాయకులను పదవులకు పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు. మంత్రాలయలం నియోజకవర్గంలో ప్రత్యేకించి 7 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో(సొసైటీ) బీసీ సామాజిక వర్గానికి చెందిన వాల్మీకులకే ఐదు చైర్మన్ పోస్టులు కట్టబెట్టడం సబబు కాదన్నారు. మిగిలిన వాటిలో ఒకటి ఎస్సీ, మరొకటి ఓసీకి కేటాయించారన్నారు. టీడీపీ మంత్రి చెప్పినా మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జి పట్టించుకోవడం లేదని, తమను చిన్నచూపు చూస్తే సహించేది లేదన్నారు. టీడీపీ వ్యవహారంపై కర్నూలు మంత్రి టీజీ భరత్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, కర్నూలు జిల్లా పర్యవేక్షకుడు నిమ్మల రామ్మోహన్ నాయుడు దృష్టి తీసుకెళ్తానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు.

క్లుప్తంగా

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచాలి


భోజనాన్ని పరిశీలిస్తున్న ఏబీవీపీ నాయకులు

ఆదోని సెంట్రల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ వీరేష్, నగర కార్యదర్శి ఉమా మహేష్, నరసింహ తదితరులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి వెళ్లిన వారు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన మెనూ ప్రకారమే విద్యార్థులకు అందించాలన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు.

మున్సిపల్ ఉన్నత పాఠశాల తనిఖీ


రికార్డులను తనిఖీ చేస్తున్న దృశ్యం

ఆదోనిటౌన్: పట్టణంలోని కల్లుబావి మున్సిపల్ ఉన్నత పాఠశాలను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ లోకేశ్వరి, మున్సిపల్ కమిషనర్ కృష్ణ తనిఖీ చేశారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనాన్ని తిని రుచి చూశారు. విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ లోకేశ్వరి మాట్లాడుతూ.. పాఠశాలలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.

అర్జీలు త్వరగా పరిష్కరించండి


మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

నందవరం: రైతుల అర్జీలను త్వరగా పరిష్కరించాలని తహసీల్దార్ శ్రీనివాసులు వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ముగతి సచివాలయాన్ని తహసీల్దార్ పరిశీలించారు. అనంతరం రైతుల ఆర్ఓఆర్ కేసులను ఆర్ఎస్‌డీటీ మహేష్ నేతృత్వంలో పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సచివాలయానికి వివిధ సమస్యలతో వచ్చే గ్రామస్తులకు అందుబాటు ఉంటూ సేవలందించాలన్నారు. సకాలంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను అందించాలన్నారు. భూ సర్వేల్లో సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయన వెంట వీఆర్వోలు, సర్వేయర్లు ఉన్నారు.

అసంపూర్తి భవన నిర్మాణాలు పూర్తి చేయండి

ఎమ్మిగనూరుటౌన్: పాఠశాలల్లో అసంపూర్తిగా మిగిలిన తరగతి గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని సీపీఎం నాయకులు రాముడు, కృష్ణలు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని పలు పాఠశాలలను సీపీఎం నాయకులు సందర్శించి సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో నాడు – నేడు పేరుతో పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ పేరు మార్చి మనబడి మన భవిష్యత్‌గా మార్చిందే కానీ ఎటువంటి పనులు చేపట్టక పోవడం విడ్డూరమన్నారు. అసంపూర్తి పనులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. తరగతి గదులను వెంటనే అందుబాటులోకి తేవాలన్నారు.

ఉత్తమ బోధనతోనే గుర్తింపు


గవిగట్టు హైస్కూల్ హెచ్‌ఎంను సన్మానిస్తున్న డీటీఎఫ్ నాయకులు

ఎమ్మిగనూరుటౌన్: ఉత్తమ బోధనతో విద్యార్థులను తీర్చిదిద్దినప్పుడు ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకట్రాముడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొరెకృష్ణలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని డీటీఎఫ్ కార్యాలయం అవరణంలో ఆ సంఘ వ్యవస్థాపకులు, గవిగట్టు హైస్కూల్ హెచ్‌ఎం రత్నం ఏసేపు పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో రత్నం ఏసేపు కొనసాగి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు గోట్ల చంద్రశేఖర్, మోహన్, వీరన్న, రామన్న, పాటిల్ ఈశ్వర్‌రెడ్డి, వెంకటేషప్ప, గంగాధర్, రవీంద్ర, దేవేంద్ర, వీరేష్, శ్రీనివాసులు, చంద్రశేఖర్ యాదవ్‌లు పాల్గొన్నారు.

'కాంతి కిరణాలు' పుస్తకావిష్కరణ


అనంతపురంలో కాంతి కిరణాలు పుస్తకావిష్కరణ గావిస్తున్న ప్రముఖులు

నందవరం: నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు, బాల సాహిత్యవేత్త బాలబంధు డాక్టర్ గద్వాల సోమన్న రచించిన 'కాంతి కిరణాలు' పుస్తకావిష్కరణ శుక్రవారం అనంతపురం జిల్లా గ్రంథాలయ సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. తెలుగు, వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ 5వ వార్షికోత్సవం సందర్భంగా రచయిత, ప్రముఖ తెలుగు సాహిత్య విమర్శలు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి, ప్రముఖ జనప్రియ కవి ఏలూరి వెంగన్న, కవి, సాహిత్యవేత్త డాక్టర్ పొట్లూరి హరికృష్ణ, ఆ సంస్థ అధ్యక్షుడు టీ.వి. రెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అమరనాథ్ రెడ్డి చేతుల మీదుగా పుస్తకావిష్కరణ గావించారు. అనంతరం ఈ పుస్తకాన్ని టీవీ రెడ్డి దంపతులకు అంకితమిచ్చారు. అత్యల్ప కాలంలోనే 76 పుస్తకాలు ముద్రించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్న కవి గద్వాల సోమన్నను ఈ సందర్భంగా సత్కరించారు.

చెత్త సేకరణపై అవగాహన


చెత్త సేకరణపై మహిళలకు అవగాహన కల్పిస్తున్న మండల అధికారులు

నందవరం: హాలహర్వి గ్రామంలో చెత్త సేకరణ, పరిశుభ్రతపై శుక్రవారం గ్రామస్తులకు మండల అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పుల్లయ్య మాట్లాడుతూ..పారిశుధ్య కార్మికులు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరించాలన్నారు. తడి, పొడి చెత్తలను వేరు చేసి చెత్త సంపద తయారీ కేంద్రాలకు తరలించాలన్నారు. ఇంటిలోని చెత్తను బయటపడేయకుండా, చెత్త డబ్బాలలో వేసుకుని పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతయని, అందుకు ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అలాగే మురుగు కాలువలు, నీటి కుంటలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోగాలు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ సందీప్, పంచాయతీ కార్యదర్శి సుజాత, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి


వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

నందవరం: ఈ నెల 9, 10వ తేదీల్లో కర్నూలులో జరిగే సీపీఐ 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సుభ్యుడు పంపన్న గౌడ్, మండల కార్యదర్శి గిడ్డయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ నాయకులు మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహాసభలకు కార్మికులు, కర్షకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, కార్మిక, కర్షకుల హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ముని, రామలింగడు, మల్లేష్, తిమ్మప్ప, బడేసాబ్, రామాంజని తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును విరమించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న అనీఫ్

ఎమ్మిగనూరుటౌన్: స్మార్ట్ మీటర్లను బిగించే యోచనను విద్యుత్ శాఖ విరమించుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి అనీఫ్, రైతు కూలీ సంఘ జిల్లా కార్యదర్శి ఏసేపులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల ముందు కూటమి నేతలు విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలో వచ్చి ఏడాదిలోపే రూ.1600 కోట్లు సర్దుబాటు పేరుతో ప్రజలపై భారం మోపడం శోచనీయమన్నారు. కూటమి ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఇప్పటికే బిగించిన స్మార్ట్ మీటర్లను సత్వరం తొలగించాలని కోరారు. సమావేశంలో ఆయా సంఘాల నాయకులు చిన్నిరాజు, పీడీఎస్ యూ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై దాడులు అరికట్టాలి

ఎమ్మిగనూరురూరల్: గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న భౌతిక దాడులను అరికట్టాలని నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కదిరికోట బతకమ్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు అరిగిలి రవి అన్నారు. శుక్రవారం డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎం. భార్గవిని మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి సన్మానించారు. గ్రామాల్లో నేటికి కులవివక్షత ఉందని ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎస్పీని కోరారు. డీఎస్పీని కలసిన వారిలో డివిజన్ అధ్యక్షులు సుమాల చార్లెస్, తాలూకా అధ్యక్షులు పుట్టపాశం మారెప్ప, టౌన్ ప్రెసిడెంట్ ప్రసన్నకుమార్, కదిరికోట జాన్, కార్తీక్, గోవిందమ్మ పాల్గొన్నారు.

జెండా ఏర్పాటుకు భూమి పూజ

ఆదోని రూరల్: ఆదోని పట్టణంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ జెండా ఏర్పాటుకు భూమిపూజ చేసినట్లు ఎమ్మార్పీఎస్ ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జి బండారి హనుమంతు మాదిగ, మనోజ్ మాదిగ తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ ఈనెల 16న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కర్నూలు పర్యటనకు వస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆదోని నియోజకవర్గ ఇన్‌చార్జిలు బండారి గిడ్డయ్య మాదిగ, భీమా మాదిగ, టౌన్ ఇన్‌చార్జిలు ఎం.జగన్, గుమ్మల బాలస్వామి, సురేంద్ర మాదిగ, స్వామి శాంతరాజు మాదిగ, విజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ నిర్మాణ పనులు ఆపండి

కోసిగి: స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పక్కన ప్రధాన రోడ్డుకు పెండ్యాల రమేష్ శెట్టి నిర్మిస్తున్న కాంప్లెక్ నిర్మాణాన్ని ఆపాలని హైకోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు వచ్చినట్లు పంచాయతీ ఈఓ చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు హైకోర్టు స్టే ఉత్తర్వులను కాంప్లెక్స్ యజమానికి శుక్రవారం ఈఓ అందజేశారు. ఈ కాంప్లెక్స్ నిర్మాణంపై కోసిగికు చెందిన ఇ. మంజునాథ్ శెట్టి, మురళీ కృష్ణంరాజు దొర, ప్రభాకర్, విశ్వనాథ్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించడంతో వారికి అనుకూలంగా నోటీసులు జారీ అయ్యాయి. నిర్మాణ పనులు చేయకుండా ఎక్కడికక్కడే నిలిపి వేయాలని కోర్టు సూచించింది.

సందేహాలను నివృత్తి చేసుకోవాలి

హొళగుంద: అర్థం కాని ప్రశ్నలు, సమాధానాలు ఇతర డౌట్స్‌తో ఇంటికెళ్లొద్దని టీచర్లు చెప్పే పాఠాలను పూర్తిగా అర్థం చేసుకుని సందేహాలను నివృతి చేసుకుని వెళ్లాలని ఆదోని డిప్యూటీ ఈఓ వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఎంఈఓ–2 కబీర్‌సాబ్, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం యూనూస్ బాషాతో మాట్లాడి విద్యార్థుల అభ్యసనం, రికార్డులు ఇతర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ సమయం వృథా చేయకుండా కష్టపడి చదువుకోవాలని ఆయన సూచించారు.

సమస్యలు పరిష్కరించండి


ఆర్టీసీ డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడికి వినతి పత్రం ఇస్తున్న ఆర్టీసీ ఉద్యోగులు

ఎమ్మిగనూరుటౌన్: స్థానిక ఆర్టీసీ డిపోలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డ్రైవర్లు, కండెక్టర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం డిపో మేనేజర్ మద్దిలేటి నాయుడికి వారు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా డిపో ఉద్యోగులు మాధవరంవలి, నరసింహులు, నీలకంఠ, సురేష్‌బాబు, శ్రీనివాసులు, మాదవ్ మాట్లాడుతూ డిపోలో చార్ట్ కౌన్సిలింగ్ జరుగక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కౌన్సిలింగ్ నిర్వహించాలని పలు మార్లు అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు సైతం వినతి పత్రం పంపామన్నారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఎమ్మిగనూరుటౌన్: అర్హత ఉండి దరఖాస్తు చేసుకొన్న ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈనెల 9వ తేదీ నుంచి జిల్లా కేంద్రంలో నిర్వహించే సీపీఐ జిల్లా మహాసభల పోస్టర్లను ఆపార్టీ నాయకులతో కలిసి స్థానిక కార్యాలయంలో ఆవిష్కరించి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజీవ్, బజారి, తిమ్మగురుడు, విజయేంద్ర, నరసింహరెడ్డి, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

స్పౌజ్ పింఛన్ల పంపిణీ

పెద్దకడబూరు: మండల కేంద్రంలో కొత్తగా మంజూరు అయిన స్పౌజ్ పింఛన్‌లను ఎంపీడీఓ ప్రభావతి ఆధ్వర్యంలో ఎంపీపీ శ్రీవిద్య, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. పెద్దకడబూరు మండల కేంద్రంలో ముగ్గురికి కొత్తగా స్పౌజ్ కింద పింఛన్ మంజూరైంది. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ జయరాముడు, వైఎస్సార్‌సీపీ యూత్ వింగ్ జిల్లా కార్యదర్శి శివరామిరెడ్డి, సీనియర్ నాయకుడు రామలింగారెడ్డి పాల్గొన్నారు.

ఆదోనిలో 96 శాతం పంపిణీ

ఆదోనిటౌన్: ఆదోని మున్సిపాలిటీలోని 42 వార్డుల్లో శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను 96 శాతం పంపిణీ చేశారు. పట్టణంలో 16,684 మంది పింఛన్‌దారులకు గానూ రూ.7,24,14,000 నగదును అందించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ లోకేశ్వరి, కమిషనర్ కృష్ణ పర్యవేక్షించారు.

వ్యక్తిపై దాడి


గాయపడిన మంగలి వీరేష్

కోసిగి: మండల పరిధిలోని డి.బెళగల్ గ్రామానికి చెందిన మంగలి వీరేష్ అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మాల బసప్ప దాడి చేసి గాయపరిచాడు. శుక్రవారం సాయంత్రం గ్రామంలో వీరేష్ తన షాప్ వద్ద ఉండగా బసప్ప అనే వ్యక్తి కట్టె తీసుకుని తలపై కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే కోసిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి ప్రథమ చికిత్స చేయించుకున్న అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. మెరుగైన వైద్యం కోసం ఆదోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గ్రామంలో బెల్టు షాపులు నిర్వహిస్తు అక్రమ మద్యం అమ్మకం విషయంలో టీడీపీకి చెందిన జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి, మంత్రాలయం ఇన్‌చార్జ్ రాఘవేంద్ర రెడ్డికి చెందిన ఇరువర్గాల కార్యకర్తల మధ్య బేధాభిప్రాయాలతో వీరేష్‌పై దాడి చేసినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

వర్షం కోసం ముస్లింల ప్రార్థనలు

ఆలూరు రూరల్: వరుణ దేవుడు కరుణించాలని శుక్రవారం పట్టణానికి చెందిన ముస్లింలు స్థానిక మార్కెట్ యార్డులో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నెల రోజులుగా వరణుడు ముఖం చాటేయడంతో పంటలు ఎండు దశకు చేరుకుంటున్నాయి. కొన్ని ప్రాంతాల్లో విత్తనం కూడా వేయలేదు.

జాతీయ ఓసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


శ్రీమఠం ఆవరణలో ఓసీ కార్పొరేషన్ జాతీయ అధ్యక్షుడు బి. కరుణాకర్‌రెడ్డి

మంత్రాలయం: దేశ వ్యాప్తంగా ఉన్న అగ్రవర్ణల పేదలను ఆదుకునేందుకు జాతీయ ఓసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు బి. కరుణాకర్‌రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం మంత్రాలయంలో కుటుంబ సమేతంగా రాఘవేంద్ర మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా 6 కోట్ల మందికి పైగా నిరుపేద అగ్రవర్ణాలు ఉన్నారన్నారు. మేజర్ జనరల్ సిన్హో నివేదిక పార్లమెంట్‌కు అందజేసిన నేపథ్యంలో నిరుపేద ఓసీలను ఆదుకునేందుకు తక్షణమే రూ.50 వేల కోట్లు కేటాయించి, జాతీయ ఓసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. శాసనసభ, పార్లమెంటు అత్యధికంగా ఓసీలకు చెందిన నాయకులే ప్రాతినిత్యం వహిస్తున్నప్పటికీ నిరుపేదల ఓసీల గురించి చట్ట సభలో చర్చించకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.

ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి


విద్యార్థినులకు సూచనలిస్తున్న డీఎస్పీ మర్రివాడ భార్గవి

ఎమ్మిగనూరురూరల్: విద్యార్థినులు ఆత్మస్థైర్యం పెంపొందించుకోవాలని ఎమ్మిగనూరు డీఎస్పీ మర్రివాడ భార్గవి అన్నారు. ప్రపంచ స్కౌట్ అండ్ గైడ్స్ దినోత్సవం సందర్భంగా మాచాని సోమప్ప బాలికల ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు శక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ భార్గవిని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థినులు చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. అందుబాటులో ఉన్న స్మార్ట్ ఫోన్‌లో నుంచి మంచిని మాత్రమే తీసుకోవాలని సూచించారు. స్కౌట్ అండ్ గైడ్స్, ఎన్‌సీసీ విద్యార్థినులు సేవా కార్యక్రమాలతో పాటు సహచర విద్యార్థినుల్లో ధైర్యం నింపాలన్నారు. డీఎస్పీని కలిసిన వారిలో పీడీలు శిరిషా, శశికళ ఉన్నారు.

విలేజ్ సర్వేయర్‌ను నియమించాలి


తహసీల్దారు గీతాప్రియదర్శినికి వినతిపత్రం సమర్పిస్తున్న సీపీఎం నాయకులు, రైతులు

పెద్దకడబూరు: మండలంలో పెండింగ్‌లో ఉన్న గ్రామాలకు విలేజ్ సర్వేయర్లను నియమించాలని సీపీఎం మండల కార్యదర్శి తిక్కన్న, సీనియర్ నాయకులు పరమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మ్యూటేషన్ చేసుకున్న రైతులకు ఆన్‌లైన్ సౌకర్యం కల్పించాలన్నారు. కొండ పరంపోగు, బంజార భూములను సాగు చేసుకుంటున్న రైతులకు కూడా ఆన్‌లైన్ పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేయాలన్నారు. మండలంలోని కొన్ని గ్రామాలలో పట్టాభూములు రీ సర్వేలో ఇనాం భూములుగా తప్పు జరిగిందని అలాంటి వాటిని పట్టా భూములుగా మార్చాలన్నారు. మండలంలోని మిగులు భూములను భూమిలేని నిరుపేదలకు పంచిపెట్టాలన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దారు గీతాప్రియదర్శినికి సమర్పించారు.

బోధనేతర పనుల నుంచి విముక్తి కల్పించండి


సంఘీభావం తెలుపుతున్న ఫ్యాప్టో నాయకులు

ఎమ్మిగనూరుటౌన్: ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి విముక్తి కల్పించాలని నియోజకవర్గ ఫ్యాప్టో నాయకులు విజి.వెంకట్రాముడు, వెంకటేశ్వర్లు, దావీదు, ఖాశింజి, ఎల్లప్ప, రామన్న, గోట్ల చంద్రశేఖర్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని వీవర్స్ కాలనీ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయ సమస్యలపై శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట 18 డిమాండ్లతో నిర్వహించే ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ఎంఈవో–1గా వారిని నియమించొద్దు


గుడేకల్ జెడ్పీ పాఠశాల ఆవరణలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

ఎమ్మిగనూరురూరల్: ఎంఈవో–1 లుగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులను నియమించొద్దని ఆపస్ బాధ్యులు రంగస్వామి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుడేకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆపస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి సర్వీస్ నిబంధనలు కోర్టులో ఉండగా ప్రభుత్వం ఓ వర్గానికి అనుకూలంగా వ్యవహరించటం ఏమిటని ప్రశ్నించారు. సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ విషయంలో న్యాయం చేస్తామని చెప్పి సంవత్సరం కాలంగా కాలయాపన చేస్తు సీపీఎస్‌లో ఉన్నారా జీపీఎస్‌లో ఉన్నారా.. తెలియని గందరగోళంలోకి నెట్టిందన్నారు. బదీలపై వచ్చిన ఉపాధ్యాయులకు రెండు నెలలుగా జీతం విషయంలో అతీగతి లేదని, ఎప్పుడు వస్తోందని తెలియదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన స్పందించి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో అందోళన కార్యక్రమాలకు సిద్ధం కావాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఆపస్ బాధ్యులు వాల్మీకి రాముడు, చిన్న రంగస్వామి, మల్లికార్జున, ఉపాధ్యాయులు విజయ్ కుమార్, ప్రసాద్, యుగంధర్, మన్సూర్, సులోచనమ్మ, నాగవేణి, మేరి, మోహనరాజు తదితరలు పాల్గొన్నారు.